# మున్నీరు

గంధం యాజ్ఞవల్క్య శర్మ



కులగిరులు విరిగి మీదబడిన భంగపాటుతో బాబాయి అర్ధరాత్రికి అర్ధరాత్రి పుష ఊరినుండి వచ్చివడ్డారు. అవిసిపోతున్న హృదయాన్ని, ఒక చేతితోను, టెలిగ్రాం మరోచేతితోను, పట్టుకొని.

'లక్ష్మీపతి'కి పిచ్చి ఎక్కిందట. మార్కాడునుండి బాబాయి చిరునామాకు వచ్చింది టెలిగ్రాం. బాబాయి కన్నీరు మున్నీరు అయ్యారు.

"నాయనా ఏమిటీపిచ్చి?" అని ప్రశ్నిస్తూ కడివెడు దుఃఖాన్ని కళ్ళలో మింగేస్తున్నారాయన.

'లక్ష్మీపతికి పిచ్చి ఎత్తింది' అనే భావం నాలో యింకా పాతుకుపోలేదు. అయోమయంగా నా మనస్సు నంతా కలచివేస్తున్నదా వార్త. లక్ష్మీపతి కంటే ముందు బాబాయిపట్ల, నా సానుభూతి ముసురుకొంటోంది. సంధ్యలోకి జారిపోయిన ఆబాటసారికి లక్ష్మీపతి – ఆశాజ్యోతి ఆయన పాలిట జీవిక. వాడలా అయ్యాడంటే – బాబాయి హృదయం కలగిపోదూ?

సరోజ బాబాయివి ఊరడిస్తోంది. మధ్య మధ్య తానూ కనుల నీరొత్తుకొంటూ.

భువిని ముసురులా కప్పిన ఆ చీకటి రాత్రిలో హృదయాన్ని ముసుగులా బాధతో క్రమ్మిన భారంతో, నరసరావుపేటనుండి 3 వందల మైళ్ళలోవున్న "మార్కాడు" కు బయలుదేరాను. బాబాయి తాను వస్తానన్నారు. పితృహృదయం అది.

ఆయన ఆ వయసులో అదవిప్రాంతమైన 'మార్కాడు'కు.... "వద్దన్నాను."

రైలువరకూ వచ్చి "నాయినా గోపాలం! ఎలాగైనా వాణ్ణితీసికొనివచ్చి నా కనుల ముందు పడవెయ్" అన్నారు బాబాయి.

రైలు కదిలింది. చిన్నగా బాబాయి దూరమయ్యారు.

బాబాయి దూరమైనవారేంకాదు. నాన్నగారి పినతండ్రి సంతానం. అయినా స్వంత తమ్ముడిమాదిరే వుండేవారు. మా లోగిలిప్రక్కనే బాబాయి ఇల్లుండేది నాన్నగారికి కరణీకం వుండటంమూలాన ఆస్తిపాస్తులు దక్కాయి. బాబాయి కుటుంబం ఆర్థికంగా, కృంగిపోయింది. నాన్నమాటంటే బాబాయికి సుగ్రీవాజ్ఞ.

లక్ష్మీపతి నాకంటే రెండు సంవత్సరాలే చిన్న. అందుమూలంగా చాల చనువుగానే వుండేవాడు. గుంటూరులో నేనూ వాడూ ఒకే కాలేజీలో చదువుకొంటూవుండే వాళ్ళం ఒకేగదిలో వుంటూ మొదటినుండి వాడిదంతా అదో ధోరణి సాహిత్యం జిజ్ఞాస వేదాంతం వాది మరో ధోరణి "సౌందర్యం....నాస్తికత్వం" నాస్తికత్వం అంటే దేవుడు లేడని వాదించడంకాదు అంతటి ఓపిక నాకుండేదికాదు. సౌందర్యోపాసనను ప్రచారం చేయటం, దేవుడున్నాడని ఒప్పుకొంటే సౌందర్యోపాసన దెబ్బతింటుందనే అభిప్రాయం వుండటాన నాస్తికుణ్ణి అని చెప్పుకొనేవాణ్ణి అనుకొంటూ.

లక్ష్మీపతి వాదించేవాడు. నేను నాస్తికుణ్ణి, అని చెప్పుకోవటమేకాని నాస్తికుణ్ని కానట సౌందర్యం ఆ భగవంతునిదగ్గర లభించినంత మరెక్కడా లభించదట, వాడి వాదన వచోధోరణుల ముందు ఓడిపోవాల్సి వస్తుందేమోననే భయం – లొంగిపోతాననే అనుమానం రెండూ నా వయో ఆధిక్యతనీడన చేరేవి

(మిగతా 93వ పేజీలో)

# మున్నీరు

15 వ పేజీ తరువాయి

వాణ్ణి మాట్లాడవద్దని ఆజ్ఞాపించేవాణ్ణి. వాడి వాదనలు వినేవాణ్ణికాదు. వాడు నోరువిప్పగానే 'నిన్నటి ప్రాబ్లొమ్ చేశావా' అనో – అలా వెళ్ళి ఫ్లాస్కులో కాఫీ పోయించుక రమ్మనో' అనేవాణ్ణి.

గుంటూరులో బి. యస్, సి అయిపోయాక మద్రాసు గిండీలో ఇంజనీరింగుకు వెళ్ళాను. రెండు సంవత్సరాల తరువాత బి. ఎ. పూర్తిచేసి, నిరుద్యోగాన్ని మేస్తూ పుసులూరు వెళ్ళాడు వాడు.

బాబాయి వాణ్ణి అంతకంటే ఈలౌకిక ప్రపంచపు మెట్లు ఎక్కించలేకపోయారు. లక్ష్మీపతి మదరాసు జాబు వ్రాస్తూవుండేవాడు తన నిరుద్యోగపు జీవితాన్ని గురించి. తాను కుటుంబానికి ఎందుకూ కొరకానివాడవుతున్నట్లు బాధపడుతూ వ్రాసేవాడు. వాడికి మానసికశాంతి కూర్చటానికి నేనేం చేయగలస్థితిలోనూ లేను. కనీసం ఇంత వేదాంతాన్ని వ్రాద్దామన్నా చేతనయ్యేదికాదు. తిరిగి వాడే వేదాంతాన్ని వ్రాయటం ప్రారంభిస్తే, నేను చదువుతున్న ఇంజనీరింగు మానివేసి సన్యాసం స్వీకరించాల్సి వుంటుంది అని భయం నాకు.

సెలవలకు పుసులూరు వెళ్ళినప్పుడల్లా సాయంత్రపు వేళలలో అలా తోట పొలాలకేసి వెళ్ళేవాళ్ళం. కుంట ప్రక్కగా వున్న బోదెకాలువగట్టున కూర్చొని కబుర్లు చెప్పుకొనేవాళ్ళం. మరో వ్యాపకం లేకపోవటంతో వాడు చదవటంతో కాలాన్ని ఎక్కువ గడిపేవాడు – అనీ వేదాంత గ్రంధాలు. మానవుడు శూన్యాంకం. భగవంతుడు పూర్ణాంకం అంటూ ఏవేవో మాట్లాడేవాడు.

ఇంజనీరింగు ఆఖరిసంవత్సరం. నాన్నకు, నాకు అభిప్రాయభేదాలొచ్చాయి, మామయ్యకూతురు రమను చేసికోనందుకంటే–మద్రాసులోని, రాఘవయ్య మాష్టారిగారమ్మాయి 'సరోజ'ను చేసికొంటానన్నందుకు నాన్న నన్ను క్షమించలేకపోయారు.

అభిప్రాయ బేధాలు నన్ను పుసులూరినుండే వేరుచేశాయి. 'నా మాటంటే లక్ష్యంలేని వాడివి నా ముఖం చూడటానికి మాత్రం నీకున్న హక్కేమిటి? త్రెంచి వేసికొంటే తెగిపోయే, ఈ పితృపుత్ర భావాలను త్రెంచి వేసికో' అని వ్రాశారు నాన్న. ఆ బంధాలు తెగనివనీ నాకు తెలుసు కాలం వేసే ముద్ర మళ్ళీ నాన్నను నన్ను దగ్గరకు తెస్తుందనీ తెలుసు. నిర్లిప్తంగా వుండిపోయాను. ఆ రోజులలో లక్ష్మీపతి వ్రాశాడు–అన్నయ్యా! నమ్మిన దానిని చిత్తశుద్ధితో ఆచరించు దేనికీ వెనుకాడకు___ అని ఇంకా ఏదో 'గీత'లో ఇలావుంది అంటూ ఏదేదో వ్రాశాడు. ఆనాటికి వాడు గీతాధ్యాయంలో – ఉన్నాడన్నమాట. అయితే వాడు మొదటిసారది నా సిద్ధాంతాన్ని ఒప్పుకోవటం.

కాలం నాన్నలో మార్పు తెస్తుందనే నా నమ్మకం, అమలై ఫలితాన్ని ఇవ్వక ముందే.

నాన్న గతించారు.

దాటిపోయిన ఆ మహారాజా కెలాగూ లేకపోయింది. నాకైనా ఆ శుభాన్ని చూసే అవకాశాన్ని దూరంచేయకు. అంది అమ్మ.

సరోజతో వివాహమయింది. నాగార్జునసాగరం దగ్గర ఉద్యోగమవుంది నాకు.

"ఆ పల్లెటూరిలోవుండి మనసు పాడు చేసికోవటం ఎందుకు. ఇక్కడకు వచ్చి వెయ్ అని జాబువ్రాసి లక్ష్మీపతిని పిలపించాను. నేనలా ఆఫీసుకు. పని జరుగుతున్న చోటుకు వెళ్ళినప్పుడల్లా సరోజకు కబుర్లు చెప్పటానికి సాయంత్రాలు నాతో షికారు బయలుదేరటానికి అనరాగా వున్నాడు. నాగార్జునసాగర్ ఆ కృష్ణావది, ఒంపుసొంపులు అక్కడి ప్రకృతి వాడికి కొంత మనశ్శాంతినిచ్చాయి.

స్నేహితులద్వారా ప్రయత్నించాను. వాడికి పారెస్టు డిపార్టుమెంటులో ఉద్యోగమయింది. మూడువందలమైళ్ళ దూరంలోవున్న 'మార్కొండు' అడవికి వేశారు.

'ఇదేమిటి అన్నయ్యా, అడవిలో ఉద్యోగం?' అన్నాడు, సరోజ, నేను ధైర్యం చెప్పాము. వేమిచ్చిన ధైర్యం కంటే మరో ఉద్యోగం రాదనే 'భయం' వాణ్ణి బయలుదేరతీసింది.

ఉద్యోగం వచ్చిందనగానే బాబాయి ఏనుగెక్కినట్లు సంబరపడిపోయారు. తీరా మార్కొండు అనేసరికి 'ఇదేమిటిరా నాయినా.... అంతదూరం పైగా అడవి మనం ఎవరం లేకుండా...."అన్నారు.

బాబాయికో ఉపన్యాసం యివ్వవలసి వచ్చింది-"కాలం ఎలా మారిపోయింది. బాబాయి తరానికి, ఈ తరానికి, మావపుడి, ఆలోచనలో, ఆచరణలో ఎంతటి మార్పువచ్చింది. నవీన ప్రయాణ సౌకర్యాల మూలంగా ప్రపంచం ఎంత చిన్నదైంది. అన్నీ వివరించాను. ధైర్యం చెపితే మేరువంత మనిషి బాబాయి.

లక్ష్మీపతి మార్కొండువెళ్ళి జాయిన్ అయ్యాడు అప్పుడప్పుడు జాబులువ్రాసేవాడు. 'అంతా క్రొత్తగా వుందని, పని తక్కువని విశ్రాంతి ఎక్కువని ఆ విశ్రాంతి తన ప్రాణానికి శత్రువులా వుందని విశ్రాంతిని ద్వేషించటం సుఖజీవుల లక్షణంకాదు.... అలాంటివారు, అణుయుగానికి పనికిరారు' అన్నారెవరో.

విరామం - ఓ శాపం. మనస్సొక శత్రువు' అని వ్రాశాడోసారి. వీడికి అన్నీ సమస్యలే అనిపించింది. ఆజాబు చదివి సరోజ - 'చూశారా' ఆ అబ్బాయిని ఒక యింటివాణ్ణి చెయ్యండి'అంది వాడి జాబులుచూచి కాలాన్ని వెళ్ళదీయలేక బాధపడుతున్నాడనుకొన్నాను కాని వాడిలా ఏకాంతాన్ని ద్వేషించడంలోని అంతరార్థం "ఇది" అని గ్రహించలేకపోయాను.

'ఏమంత తొందరలేదూ' అన్నాను.

సరోజ అదోలాచూచి "అవున్లెండి చదివిఅన్నం తిన్న అమ్మలా మీకేం, తమ ప్రయాణం ముగిసిందిగా" అంది.

ఇలాంటి అవకాశాలను సరోజ వదులు కోదు - తప్పుండా నా ప్రణయాన్ని రంగంలోకి లాక్కొస్తుంది. అప్పటికి నేనేదో చేయరానిపని చేసి పెద్దమనిషిగా చెలామణి అవుతున్నట్టు.

లక్ష్మీపతికి వ్రాశాను.

"ఇలాంటి అభిప్రాయం వాడి హృదయాంత" అంటూ పెద్ద సమాసంతో కూడిన వాక్యం వ్రాశాడు. తేల్చిన విషయం అలాంటి ప్రయత్నం వద్దు."

మరోసారి జాబులో తాను ఏదో ప్రపంచంలో వుంటున్నాడట "కొన్నాళ్ళలాగేఉంటే మనవుల్ని మరచిపోతాను" అని వ్రాశాడు.

తనకక్కడ కన్పించేది. నాగరిక మానవులు ఇద్దరేనట ఒకడు తన ఆఫీసరు సింగ్. సర్వవేళలా తాగి వుంటాడట. సింగ్‌కు వ్యసనం వేట. ఆ వేటలో పడితే, ఈ ప్రపంచాన్నే మరచిపోతాడు. వేట అంటే నాకు గిట్టదు. క్రూరజంతువులే అనుకో, అయినా అవి సృష్టికి బిడ్డలు ప్రకృతికి ఆభరణాలు. అడవి తుప్పలలో పడి ఘీంకరిస్తూ పరిగెట్టే చిరుతను చూస్తే ఎంత రమణీయంగా, వుంటుందో అలాంటివాటిని వేటాడటం సృష్టిని గర్హించటంలాంటిది. తుపాకి దెబ్బ తిని అదిపెట్టే కేకకు-మరణించే మానవుడి ఆర్తనాదానికి ఏమీ తేడాలేదు అంటూ ఏదేదో వ్రాశాడు.

సింగ్‌కు జంతువుల వేటేకాదు. ఆ అమాయక కోయ స్త్రీలను-తన నాగరిక వేషభాషలతో వేటాడతాడు.

మరో నాగరికవ్యక్తి - వాళ్ళప్యూను "రంగయ్యట. నీవు ఓసారి రాకూడదూ?" అని వ్రాశాడు. ఎలా వెళ్ళటం జీవితం అనే చట్రంలో - ఉద్యోగధర్మ మనే శిలలతో బిగింపబడ్డాను.

నాకు నరసరావుపేట బదిలీ అయింది. ఒకనాడు బాబాయి వచ్చారు. లక్ష్మీపతి నెలకు 50 రూపాయలు పంపుతున్నాడట - "ఏదో నాయనా, చన్నీళ్ళకు వేన్నీళ్ళు. గుండెమీద చేయివేసికొని నిద్రపోతున్నాను" అన్నారు బాబాయి. ఆ పితృహృదయం ఎంత గర్వంతో, ఉప్పొంగిపోయిందో -"

"ఒక్కసారి వాణ్ణి చూడాలనివుంది నాయినా -" అన్నారు బాబాయి. ఆనాడే జాబువ్రాసి పడవేశాను, సెలవు పడవేసి రమ్మని.

పదిరోజులు సెలవుపెట్టి వచ్చాడు. రావటం నాదగ్గరి నరసరావుపేటకే వచ్చాడు.

"అబ్బా, మనుషులుండే, ఈ ప్రపంచపుగాలి పీల్చి నా భాష మాట్లాడే మనుషులతో మాట్లాడి నాకూ, సంచలన ప్రపంచంతో సంబంధం వుందని జ్ఞాపకం చేసికొంటున్నట్లుంది" అన్నాడు

"పాపం" అంది సరోజ.

"వదినా, నేనున్నన్నాళ్ళూ, ఆవకాయ, మాగాయ, జజ్జీలు, కొరివికారం గోంగూర...." అంటూ ఏవేవో వాడికి మార్కెట్టులో దొరకవనిన్నీ ఏకరువు పెట్టాడు.

వాడున్న నాలుగురోజులూ, నన్నూ వాటితోనే శిక్షించింది సరోజ.

"పోనీ ఈవూరికి బదిలీ చేయించకూడదూ -" అంది. అదేదో తాను నామీద అలిగినంత తేలికపనైనట్లు—

ఆమాట వేశాను. ఉంతపనీ చేసింది— అప్పటికి నేనూ, రోజా మీమీద ఆలిగి ప్రాణం తీస్తున్నట్టు అంటూ.

ఈవూళ్ళో ఇండ్లన్నీ కూల్చేసి అడవి పాతిస్తేనే వదినా. నాకీవూరు బదిలీ—" అన్నాడు లక్ష్మీపతి.

ఇళ్ళు, నీళ్ళు దొరకని దీనికంటే మంచి అడవులు ఈ దేశంలో వున్నాయటయ్యా - అంది సరోజ.

నరసరావుపేటలో వాడున్న నాలుగు రోజులు అలా సాయంత్రాలు రైలు పట్టాలమీదుగా అవుటర్ సిగ్నలు దాటి చాలదూరం నడచివెళ్ళి నిర్జన ప్రదేశంలో కూర్చొనేవాళ్ళం.

మారోగ్వాడు అడవి, అక్కడి వాతావరణాన్ని గురించి మాట్లాడేవాడు. నీతిని లజ్జను పాతచెప్పు మాదిరి విడచివేశాడట. తనంటే మంచి అభిప్రాయం, గౌరవం వున్నాయి. కాని అక్కడి కోయ స్త్రీలను తన అధికారబలంతోను, నాగరకమైన ఆకర్షణలతోను లోగొంటున్నాడట.

ఆ కోయకాతి శీలానికి శౌర్యంలో, సింహమేలాగో అలాంటివాడట—కానీ మాటుపెట్టి సింహాలను వేటాడవచ్చు వేటంటే వీరత్వం ఏమీకాదు - మోసం చేయటం—అన్నాడు ముత్తక్క వుంది" అన్నాడు—ఓసారి.

ఎవరు? అన్నాను.

ఎవరో ముత్తక్కట. కోయజాతికి ప్రతినిధి లాంటిది. 80 సంవత్సరాల వృద్ధు. బ్రహ్మచారిణి. వైద్యం చేస్తుందట. దానికి తెలిసినన్ని పసరులు, వైద్యాలు మరెవ్వరికి తెలియవు. వీళ్లు ప్రతిసారీ క్యాంపుచేసే చోటున, గుడిసెలో వుంటుందట. ఆమె బాటసారులకు సాయంచేయటం, జపం చేసుకోవటంలో మునిగి వుంటుందట.

"నాకూ ఆమెకూ స్నేహం. నన్నెంతో ఆదరిస్తుంది వాడు చెప్పిందంతా మౌనంగా విన్నాను.

ఆమె "శబరి" అన్నాడు. ఆనాటికి లేచి ఇంటికి తిరిగి వచ్చేశాము మళ్ళీ మూడవనాడు రైలుకట్టమీదుగా షికారు వెళ్ళిననాడు వచ్చింది ప్రసంగం.

ఆ శబరిదగ్గర ఒక అమ్మాయివుంది. 18 ఏండ్లు టాయి. పేరు "మున్నీరు" అన్నాడు.

ఆశ్చర్యపోయాను "బ్రహ్మచారిణి దగ్గర అమ్మాయెలావుంది" ప్రశ్నించాను.

ఆమె కూతురుకాదు. అడవిలో దొరికింది. ముత్తక్క పెంచింది. మరి మున్నీరు అని పేరెలా వచ్చిందో తెలియదు. సౌందర్యాన్నంతా అక్కడ... ఆ అడవిలో వెలపోశాడు భగవంతుడు" అన్నాడు

అదేకామాల్చు అడవికాచిన వెన్నెల అంటే న్నాను.

"అవును వెన్నెలలానే వుంటుంది" అన్నాడు లక్ష్మీపతి.

వాడిలో మొదటిసారి అనుకొంటాను స్త్రీ సౌందర్య ప్రసంశ చూచాను

మున్నీరు సౌందర్యం ఎవరిదీకాదు. దైవ నందనంలాంటిది. పవిత్రమైనది. ముట్టరానిది. ఎటో చూస్తూ చెప్పాడీమాటలు పింగ్ మున్నీరుకోసం ప్రయత్నించాడట

ఆశక్తిగా విన్నాను.

"మున్నీరు మహాగ్నిలాంటిది. సింగ్ తన ప్రయత్నం మానుకొన్నాడు. ముత్తక్క – ఆ శబరి కన్ను తెరిస్తే భస్మమౌతాడు సింగ్——"

వాడి ధోరణి మరీ పౌరాణికంగా వుంది.

"మున్నీరు అంత అందంగా వుంటుందా–" ప్రశ్నించాను తలూవాడు ఏ. చేస్తూ వుంటుంది?

"ఎవరికీ కన్పించదు. ఎప్పుడూ గుడిసెలోనే వుంటుంది మౌనంగా."

"మరి నీవెలా చూచావు"

అదొక సంఘటనట. చెప్పాడు. ఒక నాటి రాత్రి దొంగతనంగా పుల్లరి తీసుకొనిపోతున్న వారిని పట్టుకోవటానికి ఆ దరిదాపులలో క్యాంప్ చేశాము. సింగ్ తనదారిన తాను త్రాగి వెళ్ళాడు టెంటు వదలి. నేనూ రాత్రి 8 గంటలప్పుడు అలా ముత్తక్కను పలుకరిద్దామనుకొని వెళ్ళాను. ముత్తక్కగుడిసె ఓ ఫర్లాంగుంటుంది అక్కడకు. ముత్తక్కతో ఏవో మాట్లాడుతూ వుండగానే వర్షం వచ్చింది, అప్పుడు టార్చిలైటు వెలుగులో ఒకటి రెండుసార్లు కన్పించింది మున్నీరు" ఆ రాత్రి తెల్లవార్లూ వానమూలంగా ముత్తక్క గుడిసెలో వుండిపోవాల్సి వచ్చింది.

ముత్తక్క మున్నీరు – నాముందు నిలచిపోయారు. ఒకరి ముసలితనానికి మరొకరు అడవిపాలవుతున్న సౌందర్యానికి ప్రతినిధులు. వాళ్ళ ఏజంటు లక్ష్మీపతి.

సౌందర్యం ఒకరిసొత్తు అయివుండిపోకూడదని ఒక సిద్ధాంతం వుంది. ప్రపంచంలో సౌందర్య పిపాసకులందరూ చేసికొన్న ఒప్పందమే అది. కానీ, సౌందర్యం ఇలా అడవిపాలు మాత్రం ఎవ్వరికీ అంగీకారమైన విషయంమాత్రం కాదు. అది సౌందర్య రాహిత్యమే అవుతుంది.

ఈ విషయమే అన్నాను వాడితో. మాట్లాడలేదు. ఆ మరునాడు లక్ష్మీపతి పుసులూరు వెళ్ళిపోయాడు అటునుండి అటే మార్కాడు వెళ్ళిపోతానని వాడు వెళ్ళాక నేనూ, సరోజ మాట్లాడుకొన్నాము వాణ్ణి గురించి. మా ప్రసంగంలో ముత్తక్క, మున్నీరు అందచందాలను గురించిన వాడి ప్రసంశ వచ్చాయి.

వాడిలోనూ భౌతికదృష్టి వుంది–" అన్నాను. లేకుంటే మీరే దిగ్గంతులా, ఈ వి.యలో అంది సరోజ. చెప్పానుగా అవకాశంవస్తే వదలదు సరోజ అని ఏమైనా అతణ్ణి ఒకణ్ణే అక్కడలా వదలివేయటం తగదు పెళ్ళి ప్రయత్నాలు చేయమని, మీ బాబాయిగారికి వ్రాస్తాను అంది.

సరోజ పదేపదే అంటున్న ఈ విషయం మీదకు నా దృష్టి మళ్ళింది. పోనీ వాణ్ణి పెండ్లి అనే తతంగంపెట్టి కాళ్ళూ చేతులూ కట్టివేస్తేనో అని ఆఫీసు పని మీద పుసులూరు దరిదాపుల్లోకి వెళ్ళిన నేను మరో అడుగువేశాను పుసులూరు. బాబాయితో ప్రస్తావించాను.

"అవునురా నాయినా, నాకూ వుంది. కాని వాడు ససేమిరా రుక్మిణీ పెండ్లి అయ్యేంతవరకు వద్దన్నాడు అన్నారు బాబాయి.

రుక్మిణి–లక్ష్మీపతి చెల్లెలు, పెండ్లి

తెచ్చి సిద్ధంగా వుంది బాబాయిచేత ఎకరం పొలం అమ్మించటానికి.

'నేనూ అదే ఆలోచించానురా గోపీ' దానిపెండ్లి స్థిరపడితే, వాడిమీదపచ్చే, కట్నపు రాళ్ళు, అటు సర్ది, రెండూ అయిన వనిపించవచ్చు—' అన్నారు బాబాయి.

లక్ష్మీపతి దూరపాలోచనకు సంతసించాను. ఓగజారిపోతున్న ఆ కుటుంబాన్ని పైకి లాగటం ఎంతైనా ముఖ్యం. వాడిలా 'అన్నాడట' అని సరోజకు చెప్పాను, తిరిగి వచ్చాక. సరోజ, ఏమీ మాట్లాడలేదు.

సరోజ ఏమిమాట్లాడలేదంటే, మనం చెప్పిన దానిని అంగీకరించలేదని ఈ విషయం ఆమె భావ నిఘంటువును కూలంకషంగా గత 3 సంవత్సరాలుగా శోధించిన నాకు తెలిసిన విషయం.

'ఆ అబ్బాయి వయసు '27' సంవత్సరాలు' అంది ఏదో ప్రశ్నకు సమాధానం చెప్తున్నట్లు.

'వయస్సువాడిలో ఎలాంటి మార్పును తీసికొని రాలేదు' అన్నాను. సరోజ అక్కడినుండి లేచి వెళ్ళింది తన కేదో పనివుందంటూ. ఆ విడకున్న పని నాతో వాదన మానివేయటం మాత్రమే.

లక్ష్మీపతి మన స్తత్వంమీద ఒక్క పరిశోధన చేయాలనిపించింది. జాబు వ్రాశాను. వాడి నిర్ణయంపట్ల హర్షాన్ని వెలపుచ్చుతూ .... సరోజ అన్నమాటలను ఉదహరిస్తూ—' అయినా నీకేం కాలక్షేపం జరగటానికి మున్నీరు...." వుందిగా' అని వ్రాశాను.

అలా వ్రాసి, ఎండిపోతున్న "మున్నీరు సౌందర్యంపట్ల నాకున్న సానుభూతిని వెల్లడించేసుకొన్నారనుకొని సంతృప్తి పడ్డాను. మన సత్వ శాస్త్రజ్ఞుడెవరయినా నాజాబు చూస్తే—నాకో వ్యాధిపేరు మానసికమైనది" పెట్టేవాడేనేమో!

నా జాబు వాడిలో కలిగించిన బాధను "ప్రోవు" చేసి బృహత్తరమైన రచన చేసి పంపాడు. 'మున్నీరు'ను తాను ఈ బాహ్య నేత్రాలతో చూడలేకట. ఆమె మనిషిగా దృశ్యత కాంచబడదట".... ఈ ధోరణిలో వుందా జాబు. ఆ జాబులో "మున్నీరు"ను అదేదో చీకటికి వెలుగుకు, ఆకలికి, కోరికకు, జీవికకు, ఆరణ్యానికి, గాలికి, నీటికి, వైరాగ్యానికి అతీతంగా చిత్రించాడు.

"మున్నీరు నాకిప్పుడు అతిసన్నిహితురాలు. ఆ వనకన్య సమక్షంలో అన్నింటిని మరచిపోతున్నాను. నేనెందుకో ఆమె శిష్యుడ నైపోతానేమో' అనిపిస్తోంది అని వ్రాశాడు. ఏదో వెల్లువలాంటిదానిలో వాడు కొట్టుకొని పోతున్నట్లు అన్పించింది నాకు

ప్రకృతి, వయస్సు విపరీత నిష్పత్తిలో కలిసి వాడిలో అయోమయాన్ని సృష్టిస్తున్నాయా అనే అనుమానం కలిగింది. వాడిలోని దేమిటో అర్థంచేసికోవాలనిపించింది. నా పరిశోధనను కొనసాగించ నిశ్చయించుకున్నాను. నా పరిశోధనావస్తువులు మున్నీరు – లక్ష్మీపతికి మరో జాబు వ్రాశాను.

'మున్నీరు' సామాన్య స్త్రీ. నీలో కలుగుతున్న సంచలనం పురుషునికి స్త్రీ పట్ల కలిగేదే మున్నీరు ప్రకృతి. నీవు ఏవిటో నేను చెప్పవలసిన పనిలేదను

కొంటాను. ఏమి జరిగినా అది ఈ సృష్టిలో సర్వసామాన్యమైన సంఘటనే అవుతుంది." అని వ్రాశాను. ఈ జాబు వాడిలో ఎలాంటి ప్రతీకార చర్యను పురికొల్పుతుందో చూడాలని నా ఆకాంక్ష. నా పరిశోధనా ఫలితం ఎలా వుంటుందో చూడాలని ఎదురుచూచాను.

ఈ సారి జాబు నాకు కాదు. సరోజకు వచ్చింది. సరోజచేత చీవాట్లు తినటంలో నాకు చిన్నతనంకంటే విజ్ఞానం ఎక్కువ లభిస్తుంది.

"తెలిసి తెలిసి, ఆ అబ్బాయి నెందుకలా బాధపెడతారు. అవ్యక్తంగా మనం చేసే పనులు ఎంతటి పిచ్చి పంటను అందిస్తాయో తెలుసా. జీవితాలతో వ్యాపారం. మనసులపై పరిశోధన చెలగాటాల్లాంటివి అంది. అంతటితో వూరుకోలేదు. నా పరిశోధనా పరికరాలను లాగేసుకొంది అంతే తనకు తెలియకుండా లక్ష్మీపతికి జాబు వ్రాయకూడదు అని శాశించింది. నా పరిశోధన ఆగిపోయింది.

లక్ష్మీపతిమీద పరిశోధనచేసి, మన స్తత్వంమీద డాక్టరేటు పుచ్చుకొందామనుకొన్నాను. సరోజ యూనివర్శిటీలో నా సీటు క్యాన్సిల్ చేసింది.

ఈమధ్య వాడినుండి జాబులు లేవు. మూడునెలలు గడచిపోయాయి. ఈనాడీ తంతి వార్త.

• • •

ప్రయాణ సౌకర్యాలన్నీ వుపయోగించుకొని మరునాటి రాత్రి 8 గంటలకు మార్కొండుచేరాను అక్కడనుండి లక్ష్మీపతివుండేచోటు నాలుగుమైళ్లు తెల్లవారితే కాని వెళ్ళటానికి వీలులేదన్నారు. ఆ రాత్రి అక్కడే గడిపి తెల్లవారే సరికి చేరాను. మార్కొండు గుట్ట"

ఆఫీసు ప్రక్క గదిలో వుంచారు వాణ్ణి.

మార్కొండు గుట్ట ఊరుకాదు. మార్కొండు అడవికి ముఖ ద్వారం అక్కడ ఫారెస్టు డిపార్టుమెంటువారి బంగళా ఒక్కటివుంది. దానిచుట్టూ మూడు బిల్డింగులున్నాయి. అవి సింగ్‌కు లక్ష్మీపతికి వాళ్ళ జవానుకు నిర్దేశింపబడినవి.


రుచికి శుచికి

దుర్గా విలాస్

కాఫీ అండ్ భోజన హోటల్

గుణదల

విద్యార్థులకు కన్సెషన్ రేట్లు

టీ పార్టీలకు మరియు డిన్నర్లకు మా ప్రత్యేకత

ప్రో. కాట్రగడ్డ రాధాకృష్ణమూర్తి

సింగ్‌కు నేనెవరినో చెప్పుకొన్నాను.

'కరచాలనంచేసి వాళ్ళ ఆఫీసు బిల్డింగులోనికి తీసికొని వెళ్ళాడు ప్రక్క గదిలో లక్ష్మీపతి.

ఏమని చెప్పను?

సన్నగా, కోలమొఖంతో నాజూకుగా నెమ్మదిగా ప్రక్క పాపిటతో తెల్లగా నవ్వుతూ వుండవలసిన లక్ష్మీ పతేనా అనిపించింది. మాసిన బట్టలు, సంస్కార రహితమైన జుట్టు, నానా భీభత్సంగా వున్నాడు. ఆ చూపులో [illegible]రుషత లేదు. ఎటో చూస్తున్నట్లు తనలోతానే ఏదో మాట్లాడుతున్నట్లు, గాలిలో ఏవో గీతలు గీస్తాడు. ఏవేవో మాట్లాడుతూను దగ్గరకువెళ్ళి బలవంతాన మొఖం నా వైపుకు త్రిప్పుకొని 'లక్ష్మీ' అన్నాను, వికృతంగా చూచాడు.

నన్ను గుర్తించలేదు.

'లక్ష్మీ....లే, మన వూరెడదాం. నీ కోసం బాబాయి సరోజ, రుక్కు.... అంతా ఎదురుచూస్తున్నారు.'

వాడి ధ్యాసలో లేడు.

'ఇలాంటి స్థితిలో వీణ్ణి బాబాయి ముందర ఏమని వుంచను? ఆయన గుండె పగిలిపోదూ?

ఏమీచేయలేక కన్నీరు కార్చాను.

సిగరెట్ కాల్చుకొంటూ "సింగ్" వచ్చాడు. మిష్టర్ గోపాలం, మీరలా అధైర్యపడితే ఎలా? రండిలా అన్నాడు సింగ్‌ను అనుసరించాను. వరండాలో కుర్చీలువేశాడు జవాను. నేనూ సింగ్ కూర్చొన్నాము. సింగ్ చెప్పాడు.

'నాలుగు రోజుల క్రితం, ఇక్కడకు నాలుగు మైళ్ళుంటుంది' మార్గోడు మిట్ట—" అక్కడ క్యాంప్‌చేశాము. అక్కడ రాత్రి క్యాంప్‌చేయాలని, నోట్ వ్రాసింది. లక్ష్మీపతే నేను నా తుపాకి, టార్చిలైటు తీసికొని వెళ్ళాము. ఏమైనా దొరుకుతాయేమోనని మాట్లుకేసి; తెల్లగా తెల్లవారాక వచ్చాను. నేను వచ్చేపాటికి జవాను రంగయ్య చెప్పాడు. లక్ష్మీపతి పిచ్చిగా మాట్లాడుతున్నాడట. జవాను రంగయ్యకు అర్ధరాత్రి నిద్రలేచేసరికి, పిచ్చిపిచ్చిమాటలు మాట్లాడటం విన్పించిందట. బయటకువచ్చిచూస్తే టెంటు ప్రక్కనే నేలమీద ఏవో గీతలుగీస్తూ కన్పించాడట. లక్ష్మీపతి.

"మరునాడే ఇక్కడకు తీసికొని వచ్చి ఎల్లందునుండి టెలిగ్రాం ఇప్పించాను —" అన్నాడు సింగ్.

లక్ష్మీ పతి మంచివాడు. ఒకరి జోలి పట్టించుకొనేవాడు కాదు. మా డిపార్టుమెంటులో ఇలాంటి వాళ్ళుండరు. విజాయితి పరుడు అన్నాడు సింగ్ సిగ్‌రెట్టు పారవేస్తూ.

భోజనం "సింగ్" తన బంగళా నుండి పంపించాడు. నేను ముగించాక లక్ష్మీపతికి పెట్టాలని ప్రయత్నించాను. లాభం లేకపోయింది. వాడు ఆ గదిలో కూర్చొన్నవాడలా కూర్చొనే ఏవేవో మాట్లాడుతున్నాడు.

సింగ్ మళ్ళీ కలుస్తానని చెప్పి వెళ్ళిపోయాడు. చక్కని మేధస్సు కరడు కట్టిన లక్ష్మీపతి ఉన్మాది అయ్యాడు. ఈ మన ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలియదు వాడికి తన భ్రమాభూత ప్రపంచంలో తిరుగుతున్నాడు బికారిలా.

ప్రక్క గదిలో ఖారమైన హృద

యాన్ని పొదలి పట్టుకొని నిద్రలాంటి మైకంలో ఆ రాత్రంతా గడిపాను.

తెల్లవారే సరికి వర్షం కురుస్తోంది. ఘనభోంతరాలు దద్దరిల్లేలా ప్రకృతి ఘీంకరిస్తోంది మేఘాలు ఆకాశాన్ని ఆత పత్రాల్లా, అడ్డుకొన్నాయి శూన్యం భూమి విడిపడ్డట్లు, పవలే రేయి ఉదయించినట్లు అనిపిస్తోంది.

పుడమిని నాన్చివేయనున్నట్లు–భూతలాన్ని సముద్ర భాగ గా చేయనున్నట్లు వర్షం కుంభ పోతపోస్తోంది. రివ్వు మంటోంది గాలి.

రెయిన్‌కోటుతో 'సింగ్' నేనున్న చోటుకు వచ్చాడు. ఆరడుగులుంటాడు. వస్తూనే గురువుల రాక దాసిమృతి, గుబురు దాడియు...." అన్నట్లు మనకీ వర్షం ఒకటి చూడండి' అన్నాడు.

సింగ్ తెలుగువాడే విశాఖపట్నం జిల్లా.

చలిగాలి వేస్తోంది.

సింగ్ దగ్గరున్న తాళంచెవి తీసికొని, లక్ష్మీవతివుండే క్వార్టర్సులోనికి వెళ్లాను, ఎదురుగా నాన్న, బాబాయి ఫోటో లున్నాయి ఆ ప్రక్కనే నాది, సరోజది పెండ్లినాటి ఫోటో. దుమ్ము దులిపి పడక కుర్చీలో కూర్చున్నాను. నా దృష్టి ప్రక్కనున్న పుస్తకాలమీద పడింది. వాడికి అభిమానమైన పుస్తకాలన్నీ వున్నాయి. గీత, కృష్ణ కర్ణామృతం నారాయణ తీర్థం గీతాగోవిందం. ఆ పుస్తకాలమధ్య వాడి డైరీలాంటిపుస్తకం కనిపించింది. జ్ఞాపకాలు అని వ్రాసి వుందా పుస్తకంపై పేజీలు తిరగ వేశాను వాడిదైనందిన ఓర్యే; ఒకచోట వ్రాసివుంది. "నాలో ఏదో మార్పు వస్తోన్న అనుమానం కలుగుతోంది. నా అనుమానపు తెరలు వెనక మున్నీరు "క్రీనీడలు భగవంతుడు నన్ను రక్షించాలి" అని వుంది.

చటుక్కున మెరసిందో సౌదామిని.

పడక కుర్చీలో వాలివున్నవాణ్ణి లేచి కూర్చున్నాను. ఏనాడో, ఏ ద్యాంతరంలో వదలివేయబడిన నా పరిశోధన ఆ పరిశోధనకు, నేను ఉపయోగించిన మానవ మస్తిష్కాలనే వస్తు సముదాయకపు అవశేషాలు కన్పించాయి. ఆ పేజీలను


టెలిఫోన్సు: ఎడిటర్: 7030, మేనేజర్: 4843.

మీ వ్యాపారాభివృద్ధికి జయశ్రీ ఉత్తమ సాధనం

నేడే మీ ప్రకటన పంపండి

ప్రకటన రేట్లు

ఓపెనింగ్ పేజీ 125–00 1 పేజీ 100–00 1/2 పేజీ 60–00

ఇతర వివరాలకు : అడ్వర్టైజుమెంటు మేనేజర్

జయశ్రీ

సచిత్ర మాసపత్రిక విజయవాడ-2.

అలా త్రిప్పుకొంటు సాగిపోయాను.

"అన్నయ్య జాబు వ్రాశారు. ఆయన దది భౌతికదృష్టి నన్ను కొన్ని శతాబ్దాల వెనకవున్నావని వెక్కిరించారాయన ఆయన జాబు నాలోని ఏదో బలహీనతను ప్రేలెత్తి చూపుతోంది. భయంగా వుంది నాకు

వదినకు జాబు వ్రాశాను.

మరికొన్ని పుటలు త్రిప్పాను.

ప్రతి పుటలోను లక్ష్మీపతి మున్నీరుకు సన్నిహితుడైనాడు. నాడిలో మున్నీరుపట్ల, జాలో, కరుణో అసహ్యమో ఆకర్షణో తెలియని భావన పులిమివేయబడి వుందా పేజీల నిండా.

చివరిపుట త్రిప్పాను.

మున్నీరు దగ్గరకు ముత్తక్క కోసం అనే మిషతో వెళ్ళాను. ముత్తక్క ఆవేళ వుండదని నాకు తెలుసు.

మున్నీరు తేనె యిచ్చింది. సరిగా ఉచ్చరించలేని మాటలతో అక్కడకు వచ్చినందుకు సంకోచాన్ని వెల్లడించింది. కొనదేరిన ముక్కు, విశాల నేత్రాలు ప్రకృతిని తనలో నింపుకొన్న ఒంపుసొంపులు-తెల్లని మెడ-మున్నీరు సౌందర్యలహరి——

పిచ్చివాడిలా ఆమెలోని ఎత్తుపల్లాల కేసి చూస్తున్న నన్ను చూసి నవ్వింది భయంవేసి తిరిగి వచ్చివేశాను—"

చివరిపుట లక్ష్మీపతికి పిచ్చిఎక్కిన ముందు నాలుగురోజుల తారీకుతోవుంది.

ఆపైన ఏంజరిగిందో ఊహించాలనుకొన్నాను. రివ్వున వీచిన గాలికి కిటికీ తలుపులు టపటప కొట్టుకొన్నాయి. ఎదురుగా తగిలించబడిన ఫోటో క్రింద పడి, అద్దం వగిలింది. ఫోటోలో నేనున్నవైపు అద్దమే పగిలింది,

గాలి విసురులానే లక్ష్మీపతి నేనున్న గదిలోనికి వచ్చాడు. పగిలిపోయిన పటం కేసి చూచి పెద్దగా ఏడ్చాడు. మరుక్షణం నవ్వాడు.

తన మామూలు ధోరణిలో పడ్డాడు మళ్ళీ. మనసు బొగిలినట్లు కన్నీరు కారింది. హృదయం శిథిలమైనట్లు అశ్రువులు జాలువారాయి.

'ఏమండి, అవ్యక్తంగా మనంచేసే పను లెంతటి పిచ్చిపంటను అందిస్తాయో తెలుసా.' సరోజ మాటలు మెదిలాయి స్మృతిలో. తెలిసినట్లు అనిపించింది స్వయంకృతానికి అపరాధం చెల్లించుకొంటున్నాను. ఈ నిర్జనాటవిలో దిక్కు తెలియక, అలమటించే నాకు ధైర్యం చెప్పేవారు లేరని విచారించి ఏంలాభం! తల వంచుకొని పోతున్నవాడిని, నా కుహనా సిద్ధాంత బలంతో వంచించి, ఆహూతి చేశాను. బయట వర్షపు జల్లు పడుతోంది. కొంచం ఎక్కువయిందిలా వుంది. చుట్టూ వర్షపు హోరు, పొగమంచులా ప్రకృతి దూరంగా కొండలు ఆ కొండకోనలనుండి మధ్యమధ్య మెరుపులు ప్రకృతి భీభత్సం.

ఒకమూలగా, క్రింద కూర్చొన్న లక్ష్మీపతి దగ్గరకు వెళ్ళాను అతి ప్రయత్నంమీద వాడి దృష్టిని నావైపు త్రిప్పుకొని——"లక్ష్మీ——" అన్నాను.

వెర్రిగా చూచాడు.

"మున్నీరు ముత్తక్క ఏమంటున్నారు?" అన్నాను. తన ధోరణి క్షణకాలం ఆపి మౌనం వహించాడు.

"ముత్తక్క దేవత. మున్నీరు దైవ ద్రవ్యం. నేను పశువు. నీవు పిచి—" అని బిగ్గరగా నవ్వాడు.

వాడి దృష్టిని మళ్ళీ నాకేసి త్రిప్పకో లేకపోయాను ముత్తక్క దేవత. మున్నీరు దైవ ద్రవ్యం అనే మాటలు నాలో ధ్వనించాయి. ప్రతి ధ్వనిగా నాలో ఒక ఆలోచన లేచింది. నిలుచున్న పళంగా ముత్తక్క దర్శనానికి బయలు దేరాను.

సింగ్ ఎదురయ్యాడు గేటు దగ్గర. "ఎక్కడికి" అన్నాడు.

ముత్తక్క దగ్గరకు.

"చాలాదూరం నాలుగు మైళ్ళుంటుంది. ఈ తుఫాను ఆలోచించండి—" అన్నాడు.

"ఏమయినా వెళ్ళాలి—"

"అయితే నేనూ వస్తాను—"

థాంక్స్ సింగ్‌జీ! మీరు వద్దు. లక్ష్మీపతిని చూస్తూవుండండి.

"గోపాలం! మీరు సాహసిస్తున్నారు ఈ తుఫానుకు కల్లోలమైన చిరుతలు, పులులు పిచ్చిఎక్కినట్లు తిరుగుతాయి ఆహారంకోసం. బోనీజవాను రంగయ్యను తీసికొని వెళ్ళండి దారి చూపుతాడు" అంటూ రంగయ్యను కేకవేశాడు.

నేను బయలుదేరాను ముందుగానే.

సింగ్ బంగళాలోనికి వెళ్ళి, చిన్న రైఫుల్ పట్టుకొనివచ్చాడు. దీనిని పట్టుకొని వెళ్ళండి. అకస్మాత్తుగా మీదికురికే వాటినైనా దగ్గరనుండి ఎదుర్కొనవచ్చు తడిసినా పనికొస్తుంది" అన్నాడు.

"ఇది లేకుండానే నా పిచ్చి పిచ్చి, పరిశోధనలతో జీవితాలను తుదముట్టించగలను....దీనిని పేల్చటం నాచేతకాదు" అన్నాను.

సింగ్ అర్థంకానట్టు చూచి-ఉంచండి అన్నాడు. తీసికొన్నాను. తేలికగా.... అడుగు పొడవుకు మించలేదు.

రివ్వురివ్వు మంటున్న తుఫాను గాలిలో సుగమం కాని రాలురప్పల దారి వెంట బయలుదేరాను జవాను రంగయ్య కొంచం ఎడంగా, నన్ను అనుసరిస్తున్నాడు మధ్యమధ్య నేను తిరగవలసిన మలుపులను గురించి ఎలుగెత్తి కేకవేసి చెపుతున్నాడు. యాంత్రికంగా ఆ గుట్టలను, చెట్లను దాటుకొంటూ సాగిపోతున్నాను-ఆ మహత్తర వ్యక్తి ఆ శబరి దర్శనార్థం.

ఒక గంట గడచిందేమో....నా కాళ్ళు చేతులు. రాళ్ళ కొసలకు తాకి ఛిద్రమై రక్తసిక్తాలయ్యాయి. చలికి శరీరం వణికిపోతోంది.


"ఆ గుట్టపై గుడిసే బాబూ ముత్తక్కది" వెనకనుండి కేకవేశాడు రంగయ్య.

గుట్టపై కెగప్రాకి గుడిసె వాకిట ముందు ఆగాను చింపిరిగా తెల్లనిజుత్తు లోనికి పీక్కుపోయిన కనులు ముడతలు పడిన శరీరం. 80 సంవత్సరాల ఒగ్గు ముత్తక్క కాలం ఘనీభవించినట్లు కూర్చొనివుంది ఏటో చూస్తూ.

క్షణకాలం నాకేసి చూస్తుందేమోనని వుండిపోయాను. ఆమె దృష్టి నాకేసి లేదు.

"ముత్తక్కా—"

నాకేసి, నేనెవరో తనకు తెలుసన్నట్లే చూచింది.



"లక్ష్మీపతి" అన్న నా కంఠం బొంగురు పోయింది గొణిగాను. ఏమన్నానో నాకే అర్థం కాలేదు.

"బాబూ అపరాధం జరిగిపోయింది" అంది.

అవును అన్నాను.

"ఈ పాపం మోయలేనని దేవత తేచిపోయింది. చిన్నదొర బాబన్నా చెల్లి-మున్నీ" అన్నా మసి కావాలి. అప్పుడే చెరగ పోద్దీ పాపం—"

నా ఆశాసౌధాలు కూలిపో నారంభించాయి.

"అంతే నా ముత్తక్కా ?"

బాబూ....పురిటి మైల వదలక దొరికిందీ మున్నీరు ఈ వనదేవత ఇచ్చింది దాన్ని పెంచాను పెద్దచేశాను. ఏ గాలి చొరవా, ఏ అగ్గిపు శకలతగలక పెంచాను. పెంచిన తల్లినై పేరాశ పెట్టుకొన్నాను. చిన్న దొరబాబును నమ్మి నట్టింట కాలు పెట్టనిచ్చాను-నాకుండే పగిలింది."

ముత్తక్క "వేదన"లా కన్పించింది.

"అవును ముత్తక్కా పెంచిన తల్లినంటున్నావు .... కనిన తండ్రిననే బాబాయి-వెంట తిరిగి మమతను పెంచుకొన్న చెల్లెల్ని అనే మా "రుక్కు" ఆదరించి, తల్లిననే మా సరోజ వాడి కోసం అల్లాడిపోతున్నారు."

ముత్తక్క కన్నీరు పెట్టుకొంది.

"నా చేతులు చచ్చుబడ్డాయి బాబూ, నేనే మిచ్చానా చెడిన చిన దొరబాబుకు తిరగడు" అంది.

నా ఆశా సౌధపు పునాదులు కూడ శిధిలమవుతున్నాయి. ఒక్క ఆశ-ముత్తక్క తానేమీ చేయలేనంటోంది.

బయటకేసి చూచాను. దూరంగా ఫెళ ఫెళమంటూ వృక్షం ఒకటి కూకటి వ్రేళ్ళతో కూలిపోయింది గాలివాటుకు. వర్షపుజల్లు విసరింది.

తడికసందునుండి ఎప్పుడు వచ్చిందో మున్నీరు నాచేతిలోని రైఫుల్ లాక్కొని పేల్చేసుకొంది. భళ్ళుమన్నధ్వని.

అంతా మెరుపులా క్షణంలో –

రక్తం భువినుండి బయల్వెడలిన ధారలా చిమ్మింది. మున్నీరు ధరణినంటి పడిపోయింది.

స్తంభించిపోయాను.

"మున్నీ" అంటూ కుప్పకూలిపోయింది ముత్తక్క. అంతా క్షణంలో ముగిసిపోయింది.

మున్నీరుదగ్గరగా కూర్చున్నాను. అ మాసిపోతున్న సౌందర్యలహరినుండి ఆ రాలిపోతున్న ప్రకృతికాంతినుండి, మహత్తర త్యాగకావ్యం వెలువడినట్లు వెలుబడ్డాయి మాటలు.

"వెళ్ళండిబాబూ....చిన్న దొరబాబు మనిషై నిలుస్తారు" అది భాషకాదు. భావాన్ని వెలికి చూపెట్టింది. ప్రశాంతంగా బాధను అనుభవిస్తోంది.

"ముత్తక్కా–" తానే పేల్చుకొన్నట్లు మెలి తిరిగి పోతోంది.

విశ్వాంతరాళమంతా వెలుగైనట్లు మెరపు తీగ మెరసింది. దిగ్దటమంతా మార్మ్రోగి వట్లు హుంకరించింది విహ్వల ప్రకృతి.

ఆ మెరపులో మాయమయ్యాయో— ఆత్మాహుతిలో లీనమయ్యాయో— మున్నీరు ప్రాణ వాయువులు.

మున్నీరు శారీరావశేషాన్ని – బ్రద్దలవుతున్న హృదయంతో మిగిలిన ముత్తక్క ఆ శబరని ఆ నిర్జరాటవిలో. ఏకాంతంగా వదలివేసి, మార్కొండు గుట్టవేసి బయలుదేరాను.

రివ్వున వస్తున్న ఆ తుపాను గాలి బహుశా, మున్నీరు—"ఉ వీడ్కోలు గీతాన్ని ఆలాపిస్తుందేమో....భూమిని ఆకాశాన్ని ఒకటిగా చేస్తున్న ఆ వర్ష ధారలు మున్నీరు" స్మృతిపట్ల ప్రకృతి కారుస్తున్న కన్నీటి ధారలేమో!

మార్కొండు మిట్ట నానుకొని, ఒడ్డొరసి పారుతూన్న ఏటి గంభీరధ్వని మున్నీరు సుషుప్తి పట్ల తన దీన గళంలో ఆలపిస్తున్న దీనారావమేమో.

ఏమో!

నేనొక కన్నీటి బొట్టయినా రాల్చానో లేదో–!

లక్ష్మీపతికేసి నా కళ్ళు పరువెత్తుతున్నాయి. ★


జయశ్రీ చందాదార్లకు చక్కని అవకాశం

జూన్ 1 వ తేదీలోపుగా రు 16/-లు. పంపితే 2 సం॥ వరకు ప్రత్యేక సంచికలతోసహా పోస్టులో మీ ఇంటికి మా ఖర్చుతో పంపగలం. అలాగే 9/-లు పంపితే చాలు ప్రత్యేక సంచికలతోసహా 1 సం॥ పాటు మీ గృహానికి చేరుకుంది. అయిదు రూపాయిలు పంపితేనే చాలు ఆరు మాసాలవరకు మీకు జయశ్రీ ప్రతినెలా వస్తుంది. కాన చందాదార్లు ఈ సదవకాశాన్ని సద్వినియోగంచేసుకోగలరని ఆశిస్తూ ఈ చక్కని అవకాశంకలిగించాం.

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్
జయశ్రీ
సచిత్ర మాస పత్రిక విజయవాడ-2.

ఫోన్లు : ఎడిటర్ : 7030
మేనేజర్ : 4843